بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 23.02.2018 (Telugu)**

## “నేటి వరకు ఇటువంటి వివేకవంతమైన సంబాషణ, ఇటువంటి నిదర్శనములతో కూడిన ప్రసంగము ఎవరి నోట వినలేదు, మీ ఖలీఫా చాలా గొప్ప విద్యావంతులు కావచ్చును, ప్రపంచ మతముల పట్ల వారికి అపార అవగాహన గలదు”

## ముస్లిహ్ మౌవూద్ భవిష్యవాణి గురించి హుజూరె అన్వర్ అద్భుత ఖుత్బా, జమాఅత్, జమాఅతేతరుల అభిప్రాయముల విశ్వాసభరిత ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 23.02.2018 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ఈ రోజులలో జమాఅతులు ముస్లిహ్ మౌవూద్ మహోత్సవము గూర్చి సభలు నిర్వహించుచున్నవి. అల్లాహ్ తఆలాతో సందేశమందుకొని ఒక కుమారుని జన్మ గురించి 20 ఫిబ్రవరి తేదీన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రకటించిరి. దీని గురించి కరపత్రము ప్రచురించిరి. ఆ కరపత్రము 20 ఫిబ్రవరి 1886 తేదీన ముద్రించబడెను. హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిస్సాని పుట్టినందున కాక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక గొప్ప భవిష్యవాణి పూర్తి అయినందున ముస్లిహ్ మౌవూద్ రోజును జరుపుకోవడం, సభలు నిర్వహించడం జరుగును. ముస్లిహ్ మైవూద్ రోజును జరుపుకున్నప్పుడు ఇతర ఖలీఫాల రోజులను ఎందుకు జరుపుకోరని కొందరు అడుగుచుందురు. కనుక ఈ రోజు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ పుట్టిన రోజు కాదని నేనీ వివరణ ఇచ్చినాను. వారు 12 జనవరి 1889 తేదీన జన్మించిరి. ఈ కొద్దిపాటి వివరణ తరువాత నేడు నేను ముస్లిహ్ మౌవూద్ భవిష్యవాణి గురించి కొన్ని విషయములు తెలుపుతాను. అన్నిటికంటే ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పదములలోనే ఈ భవిష్యవాణిని ప్రవేశపెట్టుతాను. ఈ భవిష్యవాణి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజి గురించే వుండెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనలతో తెలియును. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ అభిప్రాయము కూడ ఇటులనే వుండెను. ఈ భవిష్యవాణి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజి గురించేనని మరికొందరు మహానులు కూడ అభిప్రాయడిరి. దీనికి సంబంధించిన వివిధ ప్రత్యేకతలు వుండెను, లక్షణములుండెను. ఈ లక్షణములు ఈ విధముగా పూర్తి అయినవని జమాఅత్ సభ్యులు, జమాఅతేతరులు ప్రస్తావించిరి, భావించిరి. దీని గురించి కొన్ని ఉదాహరణలను నేను వివరింతును.

దీని తరువాత సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పదములలోనే భవిష్యవాణి ముస్లిహ్ మౌవూద్ రజిను చదివి వినిపించిరి. అనంతరం ఇట్లనిరి. సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ భవిష్యవాణి గురించి ఇట్లనిరి. నా మొదటి కుమారుడు మరణించినప్పుడు బుద్ధిలేని మౌల్వీలు, వారి మిత్రులు, క్రైస్తవులు, హిందువులు అతని మరణము పట్ల అమితానందము వ్యక్తపరచిరి. 20 ఫిబ్రవరి 1889 తేదీ నాటి భవిష్యవాణిలో కొందరు కుమారులు మరణింతురని చెప్పబడెనని పదే పదే వారికి చెప్పబడెను. కనుక బాల్యములో ఒక బాలుడు తప్పక మరణించవలసి వుండెను. అయినను వారు నిందారోపణను వీడలేదు. అప్పుడు అల్లాహ్ తఆలా నాకు మరో కుమారుని శుభవార్త నిచ్చెను. నా ఆకుపచ్చ రంగు కరపత్రములోని 7వ పుటలో ఆ రెండవ కుమారుని పుట్టుక పట్ల శుభవార్త గలదు. రెండవ బషీర్ ప్రసాదించబడును. అతని రెండవ పేరు మహ్మూద్ అని పెట్టబడును. అప్పటి వరకు అనగా 1 సెప్టెంబర్ 1888 వరకు అతడు జన్మించలేదు. కాని అల్లాహ్ తఆలా వాగ్దానము ప్రకారము అతడు నిర్ణీత గడువు లోపు తప్పక జన్మించును. భూమ్యాకాశములు అతలాకుతలం కావచ్చును. కాని అతని వాగ్దానములు దాటవు. హుజూరె అన్వర్

ఇట్లనిరి. వారి స్థాయి గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు అభిప్రాయము ఎట్లుండెనో ఒక కథనమును వినిపిస్తాను.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ మరణము కంటే ఆరు నెలల ముందు యస్సర్నల్ ఖుర్‌ఆన్ బాలశిక్ష రచయిత హజ్రత్ పీర్ మన్జూర్ ముహమ్మద్ గారు హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం కరపత్రములను నేడు చదవగా వాగ్దత్త కుమారులు మియాఁ గారే అనగా హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్‌మూద్ అహ్మద్ గారేనని నాకర్థమైనదని వారితో వేడుకొనిరి. హజ్రత్ ఖలీఫా అవ్వల్ ఇట్లనిరి. 'మాకు ఇంతకు ముందే తెలుసు. మేము మియాఁ గారితో ఎంత మర్యాదగా వ్యవహరిస్తామో, వారిని ఎంతగా గౌరవిస్తామో మీరు చూడరా?' ఆ పీర్ గారు ఈ పదములనే వ్రాసి ధృవీకరించాలని కాగితము అందించిరి. దానిపై హజ్రత్ ఖలీఫా అవ్వల్ ఇట్లు వ్రాసిరి. ఈ పదములను నేను సోదరులైన పీర్ మన్జూర్ ముహమ్మద్ గారితో అన్నాను. అనంతరం సంతకము చేసిరి. ఇది 10 సెప్టెంబర్ 1913 తేదీ. వారిట్లనిరి. మరుసటి రోజు అనగా 11 సెప్టెంబర్ 1913 తేదీన హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ గారు ఇంట్లో మంచముపై పడుకొని వుండిరి. నేను కాళ్లు నొక్కడం మొదలు పెట్టితిని. కొంత సేపటికి ఏమి మాట్లాడకుండానే వారు అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ స్వయముగా ఇట్లనిరి. ఇప్పుడే ఆ అంశము అనగా హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్‌మూద్ అహ్మద్ గురించే ఈ భవిష్యవాణి గలదను విషయమును ప్రచురించకండి. వ్యతిరేకత ఎదురైనప్పుడు దానిని ప్రచురించగలరు.

మరొక మహానులు గౌ॥ గులాం హుసేన్ నంబర్దార్ వీధి సియాల్కోట్ నగరము గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని తానే ముస్లిహ్ మౌవూద్‌నని ప్రకటించుకున్న తరువాత ఇట్లు వ్రాసిరి. నా ప్రియమైన మార్గదర్శకులు, నాయకులు అయిన హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్! జనవరి 30 తేదీ నాటి అల్‌ఫజల్ పత్రికను చదివి నేను అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపుచున్నాను. నా దివ్య స్వప్నమును కూడ అల్లాహ్ తఆలా పూర్తి చేశాడు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ జీవితములోనే అల్ ఫజల్ కార్యాలయములో కీ॥శే॥ షాదీఖాన్ సియాల్కోటి గారి సమక్షములో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ తరువాత మీరు ఖలీఫా అయితారు, సఫలమైతారు, మీకు దివ్యవాణి అందునని హుజూర్ గారికి శుభాకాంక్షలు ఇచ్చిన విషయము మీకు గుర్తుండే వుండవచ్చును. ఈ దివ్యవాణిని నేను హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ గారికి వినిపించగా హుజూర్ చాలా అనందము వ్యక్తపరచి ధృవీకరించిరి కూడ. అందుకే వారికి విరుద్ధముగా తీవ్ర వ్యతిరేకత మొదలైనదని కూడ అనిరి. కీ॥ శే॥ సయ్యద్ హామిద్ షాహ్ గారికి కూడ ఈ స్వప్నము వినిపించితిని. అల్‌హందులిల్లాహ్ హుజూర్ స్వయముగా ముస్లిహ్ మౌవూద్‌నని ప్రకటించారు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ స్వయముగా ఈ ప్రకటన 1944 సం॥లో చేసిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ గారి జీవితములోనే మీరు ఖలీఫతుల్లాహ్, ముస్లిహ్ మౌవూద్ అని నాకు నమ్మకము కలిగెను.

ఇదే విధముగా మరో మహానులు గౌ॥ సూఫీ ముతీవుర్రహ్మాన్ బంగాలీ గారు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ పేరున ఒక ఉత్తరములో ఇట్లు వ్రాసిరి. నేను స్వప్నములో ఇట్లు చూచితిని. పండుగ వాతావరణము గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక అతి ఎత్తైన ప్రదేశములో నిలబడి తెల్ల చొక్కా ధరించి ఖుత్బా ప్రసంగించుచున్నారు. ఖుత్బా ముగిసిన తరువాత కరచాలనం చేయుటకు నేను ముందుకు అడుగు వేయగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బదులు హుజూరె అన్వర్ అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని వున్నారు. ఈ స్వప్నమును నేను కేప్టెన్ డా॥ బద్రుద్దీన్ గారికి, నా సోదరులైన గౌ॥ మౌల్వీ జిల్లుర్రహ్మాన్ ముబల్లిఘ్ బంగాల్ గారికి తెలిపితిని. హజ్రత్ అమీరుల్ మునినీన్ గురించి మసీహ్ మౌవూద్ భవిష్యవాణిలో అతడు అందములో నీ పోలికలు కలిగివుండునను విషయము నీకు చూపబడదినదని మౌల్వీ జిల్లుర్రహ్మాన్ గారనిరి.

ఇంకా మౌల్వీ ఇస్మాయీల్ సర్సావీ గారిట్లు తెలిపిరి. భవిష్యవాణిలో ప్రస్తావించబడిన బాలుడు మియాఁ మహ్‌మూదేనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అన్నట్లు మేము చాలా సార్లు విన్నాము. వారింకా ఇట్లు అన్నట్లు కూడ మేము విన్నాము. మియాఁ మహ్‌మూద్‌లో ఎంత ధార్మిక ఉద్రేకము వున్నదనగా కొన్ని సార్లు నేను అతని కొరకు దుఆ చేస్తాను.

అల్లాహ్ తఆలా చెప్పనంత వరకు హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు మసీహ్ మౌవూద్ తానేనని ప్రకటించలేదు. ప్రకటించాలని స్పష్టముగా అనుమతి లభించినప్పుడే ప్రకటించిరి. అప్పుడు వారిట్లనిరి. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రస్తావించిన అనేక లక్షణములు పూర్తి అయినందున జమాఅత్ సభ్యులు చాలా మంది ఈ భవిష్యవాణి నా గురించేనని ఎల్లప్పుడు అనేవారు. ఇలా ప్రకటించాలని అల్లాహ్ తఆలా నన్ను ఆదేశించనంత వరకు నేను ప్రకటించనని అనేవాడిని. నా నోట ఈ ప్రకటన చూపించే రోజు రానే వచ్చినది.

ప్రకటన చేసేటప్పుడు హుశ్యార్‌పూర్ సభలో వారిట్లు ప్రకటించిరి. నేను అల్లాహ్ తఆలా ఆదేశము మేరకు ప్రమాణము చేసి ప్రకటించుచున్నాను. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణి ప్రకారము హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నామమును భూమి అంచుల వరకు అందించవలసిన వాగ్దత్త కుమారుడను నేనేనని అల్లాహ్ తఆలా సూచించెను.

లాహోర్ సభలో వారిట్లనిరి. ఏకేశ్వరుడైన అల్లాహ్ ప్రమాణము చేసి చెప్పుచున్నాను. అతని పేరున అసత్య ప్రమాణము చేయుట అబద్ధీకుల పని. అతని పేరున అసత్యమాడు వ్యక్తి అతని శిక్ష నుండి తప్పించుకోలేడు. అల్లాహ్ తఆలా ఈ నగరము లాహోర్‌లోని 13వ నంబర్ టెంపుల్ రోడ్ షేక్ బషీర్ అహ్మద్ అడ్వకేట్ గారి గృహములో ముస్లిహ్ మౌవూద్ భవిష్యవాణి నా గురించేనని నాకు తెలిపెను. ప్రపంచ నలు మూలల వరకు ఇస్లాం చేరుటకు, ప్రపంచములో దైవ ఏకత్వము స్థాపితమగుటకు కారణమగు ముస్లిహ్ మౌవూద్ తానేనని నాకు వార్త అందించెను. ముస్లిహ్ మౌవూద్ భవిష్యవాణిలో హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సుమారు 50 కంటే ఎక్కువ సంకేతములను ప్రస్తావించిరి. వారి ఈ ప్రత్యేకతలను ఏ విధముగా జమాఅత్ సభ్యులు, ఇతరులు హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్‌లో చూసినారో నేనిప్పుడు ప్రస్తావింతును. హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ మరణము సందర్భమున హ్జ్రత్ సయ్యద్ అబుల్ ఫర్ష్ అల్‌హసనీ దమిష్క్ వారిట్లు తెలిపిరి. హ్జ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్హు మృతితో మాకు తీవ్ర దుఃఖము, బాధ కలిగినది, ప్రతి అహ్మదీకి అతి దుఃఖము కలిగెను. దమిషక్ జమాఅత్‌నకు కూడా ప్రత్యేకంగా బాధ కలిగినది. ఎందుకనగా దమిష్క్ జమాఅత్ ను హుజూర్ రజియల్లాహు అన్హు నేరుగా స్థాపించిరి. దానిని వారు స్వహస్తములతో నాటిరి. వారి ప్రత్యేక శ్రద్ధ, ఆధ్యాత్మికత దానికి పుష్కలముగా లభించెను.

హ్జ్రత్ మసీహ్ మౌవూద్ భవిష్యవాణి సత్యమును అల్లాహ్ తఆలా ఇతరుల నుండి బహిర్గతపరచెను. ఒక గౌరవనీయ అహ్మదియేతర విద్యావంతులు మౌల్వీ సమీవుల్లాహ్ ఖాన్ ఫారూఖి గారు పాకిస్తాన్ ఏర్పాటు కాక ముందు "సత్య ప్రకటన" పేరున ఒక కరపత్రములో ఇట్లు వ్రాసిరి.

వారికి అనగా హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఇట్లు సమాచారమందెను. నీ జమాఅత్ కొరకు నీ సంతానము నుండే ఒక వ్యక్తిని నిలుపుదును, అతన్ని ప్రత్యేకముగా నా సామీప్యము, దివ్యవాణితో సత్కరింతును. అతని ద్వారా సత్యము అభివృద్ధి చెందును. అనేకులు సత్యమును స్వీకరింతురు. ఈ భవిష్యవాణిని పదే పదే చదువుము, ఇది పూర్తి అయినదా కాదా విశ్వాసముగా చెప్పండి! ఈ భవిష్యవాణి చేయబడినప్పుడు ప్రస్తుత ఖలీఫా ఇంకా బాలునిగానే వుండిరి. వారిని ఖలీఫాగా నియమించాలని మిర్జా గారు ఎలాంటి పత్రము వ్రాసివ్వలేదు. ప్రజలే ఖలీఫాను ఎన్నుకోవాలని సూచించిరి. అప్పుడు అధికులు హకీమ్ నూరుద్దీన్ గారిని ఖలీఫాగా ఎన్నుకొనిరి. వ్యతిరేకులు భవిష్యవాణి పట్ల ఎగతాళి చేసిరి. కుమారుడు (ఖలీఫా) అగునని చెప్పినా కుమారుడు కాలేదు. కాని హకీమ్ గారు మృతి చెందిన తరువాత మిర్జా బషీరుద్దీన్ అహ్మద్ ఖలీఫాగా ఎన్నుకోబడిరి. వారి కాలములో అహ్మదియ్యత్ ఆశ్చర్యకరముగా అభివృద్ధి చెందినదని అనుటలో సందేహం లేదు. కనుక ఈ భవిష్యవాణి అన్ని విధాలా పూర్తి అయినదని స్పష్టమైనది.

భారత దేశ ముస్లిమేతర సిక్ జర్నలిస్ట్ 'రంగీన్ అమృత్‌సర్' పత్రిక సంపాదకులు అర్జున్ సింగ్ ఇట్లు ఒప్పుకొనిరి. మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారు అనగా ప్రస్తుత ఖలీఫా ఇంకా బాలునిగానే వున్నప్పుడు మిర్జా గారు 1901 సం॥లో ఇట్లు భవిష్యవాణి చేసిరి.

నీకొక కుమారుడు పుట్టునని శుభవార్త నందించెను ఒక రోజు నా ప్రియునిగా మారును

ఆ చంద్రుని నుండి చీకటిని దూరము చేయుదును　　ఒక ప్రపంచమునే త్రిప్పెనని చూపింతును
శుభవార్త కాదు హృదయ ఆహారమందించెను　　నా శత్రువులను కించపరచిన అల్లాహ్ పవిత్రుడు

నిస్సందేహముగా భవిష్యవాణి ఆశ్చర్యము కలిగించినది. 1901 సం॥లో మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ ఏదో గొప్ప విద్యావంతులు, పండితులు కారు. వారి రాజకీయ విశిష్టత కూడ బహిర్గతము కాలేదు. అప్పుడు నీ కుమారుడు అట్లుండును, ఇట్లుండునను‌ట తప్పక ఏదో ఆధ్యాత్మిక శక్తికి నిదర్శనం. మిర్జా గారు ఒక సంస్థను ప్రారంభించినందున నా తరువాత నా కుమారుడు నా పీఠాధిపతి అగునని మిర్జా గారికి ఆలోచన కలిగివుండవచ్చునని అనవచ్చును. కాని ఈ ఆలోచన తప్పే. ఎందుకనగా ఖలీఫా నా కుటుంబము లేదా నా సంతానము నుండే కావాలని మిర్జా గారు ఖిలాఫత్‌నకు షరతు పెట్టలేదు. మొదటి ఖలీఫాకు మిర్జా గారి కటుంబముతో ఎలాంటి సంబంధము లేకుండెను. మౌల్వీ హకీమ్ నూరుద్దీన్ గారి తరువాత మరో వ్యక్తి కూడ ఖలీఫా అయ్యే అవకాశముండెను. అప్పుడు కూడ మౌల్వీ ముహమ్మద్ అలీ అమీర్ జమాఅత్ లాహోర్ గారు కూడ ఖిలాఫత్‌నకు అభ్యర్థిగా వుండిరి. కాని అధికులు మిర్జా బషీరుద్దీన్ గారికి ప్రాధాన్యతనిచ్చిరి. ఈ విధముగా వారు ఖలీఫాగా ఎన్నుకోబడిరి. పెద్ద మిర్జా గారిలో ఏదేని ఆధ్యాత్మిక శక్తి లేనిచో నాకు ఇటువంటి లక్షణములు గల ఒక కుమారుడు జన్మించునని వారికెలా తెలిసినదనే ప్రశ్న ఉత్పన్నమగును. మిర్జా గారు పై ప్రకటన చేసినప్పుడు వారికి ముగ్గురు కుమారులుండిరి. ఆ మగ్గురి కొరకు వారు దుఆలు చేసేవారు. కాని భవిష్యవాణి ఒక్కరి గురించే వుండెను. ఆ భవిష్యవాణి పూర్తిగా అటులనే పూర్తి అయినట్లు మనము చూచుచున్నాము. అతడు ప్రపంచములో ఒక మార్పుకు నాంది పలికెను.

ఇస్లాం ధర్మ గొప్పదనము, దైవ గ్రంథ అద్భుతము ప్రజలకు స్పష్టముగా తెలుసుట ఆ వాగ్దత్త కుమారుని ఉద్దేశముండెను. భారత్, పాక్ ఉపఖండములో ప్రఖ్యాత ముస్లిం నాయకుడు కవి మౌల్వీ జఫర్ అలీ ఖాన్ జమీన్దార్ సంపాదకులు ఈ విధముగా స్పష్టమైన పదములలో అంగీకరించుచు తమ ప్రజలతో ఇట్లనిరి. జాగ్రత్తగా వినుము. ప్రళయ దినము వరకు మీరు మీ అనుచరులు మిర్జా మహ్మూద్‌తో పోటీ పడలేరు. మిర్జా మహ్మూద్ దగ్గర ఖుర్ఆన్ వున్నది. ఖుర్ఆన్ జ్ఞానమున్నది. మీ వద్ద ఏమున్నది. మీరు స్వప్నములో కూడ ఖుర్ఆన్ చదవలేదు. ఒక సంజ్ఞతోనే సర్వమును త్యాగము చేయుటకు సిద్ధముగా నున్న జమాఅత్ మిర్జా మహ్మూద్ గారి వద్ద నున్నది. వివిధ విద్యల నిపుణులైన ముబల్లిఘ్‌లు మిర్జా మహ్మూద్ దగ్గర వున్నారు. ప్రపంచములోని ప్రతి దేశములో అతడు పతాకము ఎగురవేసెను

జమాఅత్ సభ్యులు, జమాఅతేతరుల అభిప్రాయముల ప్రకారము భవిష్యవాణి సత్యము స్పష్టమైనది. నేడు జరుగుచున్న సభలలో భవిష్యవాణి ప్రస్తావన, వారి ఘన కార్యముల ప్రస్తావన జరుగుచున్నది. వాటిని విని మనము హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు స్థాయి అంతస్తులు పెరుగుటకు దుఆలు చేయవలెను. మన ఆత్మ పరిశీలన కూడ చేసుకోవలెను. అహ్మదియ్యత్ అభివృద్ధి కొరకు ధృఢ సంకల్పముతో తమ ప్రతిభ, సామర్థ్యములను జమాఅత్ ప్రతి సభ్యుడు వినియోగించవలసిన అవసరమున్నది. మనిమిలా చేసినచో అహ్మదియ్యత్ అభివృద్ధిని మనము గతము కంటే ఎక్కువ పూర్తి అయినట్లు చూడగలము. అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించు గాక! (ఆమీన్)

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.................................................................................

.................................................................................

.................................................................................